మీ వార్త మాకు పంపండి: 92949 92992

19.07.2024 | కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, సిరిసిల్ల

సంపుటి 01 | సంచిక 92

TELANGANA CAPITAL

# తెలంగాణ క్యాపిటల్

నిజం.. నిజాయితీ.. నిబద్ధత

TELANGANA CAPITAL NEWS

కాంప్లిమెంటరీ కాపీ ▶ www.telanganacapitalnews.com

పేజీలు 04



## ఊరూరా రైతు సంబురాలు

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, కోనరావుపేట:** కోనరావుపేట మండలం నిజామాబాద్ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకి రెండు లక్షల రుణమాఫీ చేస్తున్న సందర్భంగా రైతు సంబరాల్లో ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ స్వయంగా ట్రాక్టర్ నడుపుతూ, డప్పు డోలు వాయిస్తూ రైతు వేదిక వద్దకు వెళ్లారు.అనంతరం రైతులతో కలిసి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలభిషేకం చేశారు. రైతుల కన్నుల్లో వెలుగులు నింపడమే ప్రభుత్వ ధ్యేయం అన్నారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

**సిరిసిల్లలో..**

**సిరిసిల్ల:** సిరిసిల్ల పట్టణంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్ ఆధ్వర్యంలో నిర్వహించిన రైతు రుణమాఫీ వేడుకల్లో సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కె కె మహేందర్ రెడ్డి పాల్గొన్నారు. రుణ మాఫీ విడుదల చేయడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.అనంతరం స్వీట్స్ ఒకరికొకరు తినిపించుకొని, ప్రజలకు పంపిణి చేశారు. ఈ సందర్భంగా మహేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పేద ప్రజల పక్షపాతి అని, ఇచ్చిన మాట ప్రకారం 2 లక్షల రూపాయల రుణమాఫీ చేశామని,సబ్బండా వర్గాలను కంటికి రెప్పగా కాంగ్రెస్ పార్టీ కాపాడుకుంటుదని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.




## బ్యాంకర్లు నిబంధనలు పాటించాలి..

- రైతు ఇబ్బందులు పడకుండా చూడాలి..
- 35,686 రైతు కుటుంబాలకు రుణమాఫీ కింద 194.64 కోట్లు జమ
- కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి
- రుణమాఫీ అంశంపై బ్యాంకర్లతో సమన్వయ సమావేశం

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, కరీంనగర్:** రైతు రుణమాఫీ అంశంలో బ్యాంకర్లు ప్రభుత్వ నిబంధనలు కచ్చితంగా పాటించాలని పమేలా సత్పతి ఆదేశించారు. గురువారం కరీంనగర్ కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో రైతు రుణమాఫీ అంశంపై బ్యాంకర్లతో జిల్లా కలెక్టర్ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు రుణమాఫీకి సంబంధించిన అంశాలపై బ్యాంకర్లతో చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా రైతు రుణమాఫీ పథకాన్ని అమలు చేస్తున్నదని పేర్కొన్నారు. కరీంనగర్ జిల్లాలో 35,686 రైతు కుటుంబాలకు సంబంధించిన 37,745 బ్యాంకు ఖాతాల్లో ప్రభుత్వం 194.64 కోట్లు జమ చేయనుందని తెలిపారు. రేషన్ కార్డును కేవలం రైతు కుటుంబాల గుర్తింపు కోసమే ప్రభుత్వం తీసుకుంటున్నదని చెప్పారు. రైతు కుటుంబాన్ని యూనిట్ గా తీసుకొని

- మిగతా 2లో..



## గుంతలు బాబోయ్ గుంతలు

### ప్రయాణికులకు ప్రాణసంకటగా మారిన రహదారులు

తెలంగాణ క్యాపిటల్ న్యూస్, ఇల్లంతకుంట: పెద్దలింగాపూర్ నుండి అనంతగిరి సిరికొండతెనుగువానిపల్లె మరియు మేళ్లచెరువు వెళ్ళటకు ప్రధానరహదారి అయినటువంటి పెద్దలింగాపూర్ రోడ్డు పూర్తిగా గుంతలు పడి వాహనాదరులకు తీవ్ర ఇబ్బందికరంగా మారింది గత ప్రభుత్వం మిషన్ భగీరథ పైపులైన్ కోసం తవ్వి మరియు వ్యవసాయ పైపులను ఇష్టాను సారంగా తవ్వి సరిగ్గాతవ్వి పూడ్చకపోవడంతో వ్యవసాయ భూముల నుండి వచ్చే నీటిని రోడ్లపైకి వదలడంతో చిన్నగుంతలు చెరువులను తలపించే విదంగా అయినాయి మరియు గతంలో ఉన్న ప్రభుత్వం పెద్దలింగాపూర్ నుండి అనంతగిరి పోచమ్మ టెంపుల్ వరకు డబుల్ రోడ్డు నిర్మాణం చేపడతానని చేపట్టకపోవడం టెంపుల్ కు ప్రధానరహదారి కావడం ఇకనైనా రోడ్డు నిర్మాణం పనులను ప్రారంభించాలని ప్రజలు భక్తులు కోరుతున్నారు.

# లక్ష్యంతో ముందుకు సాగితే విజయాలు

## డాక్టర్ పొన్నం రవిచంద్ర



**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, కరీంనగర్:** కృషి పట్టుదలతో పాటు ఒక లక్ష్యం ఏర్పరుచుకుని ముందుకు సాగినపుడు విజయాలు వాటంతట అవే వస్తాయని ఫెడరేషన్ ఆఫ్ ఫిలిం సొసైటీ సౌత్ రీజియన్ అసిస్టెంట్ జనరల్ సెక్రటరీ డాక్టర్ పొన్నం రవిచంద్ర అన్నారు. అసిస్టెంట్ జనరల్ సెక్రటరీగా ఎన్నికైన సందర్భంగా గురువారం స్థానిక మాచర్ల గార్డెన్లో కరీంనగర్ పట్టణ గౌడ సంఘం, రవిచంద్ర మిత్రమండలి ఆధ్వర్యంలో జరిగిన ఆత్మీయ సత్కార సమావేశంలో రవిచంద్ర మాట్లాడారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ దేశంలో ఫిలిం సొసైటీ ల పటిష్టతకు తన వంతు కృషి చేస్తానని, తనను అభిమానంతో సత్కరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు. అనంతరం జరిగిన సత్కార సభలో పంజాల వెంకటేశ్వర్లు, యాగాండ్ల అనిల్ గౌడ్, కొత్తురి జగన్ గౌడ్, జిల్లా గోప సంఘం అద్యక్షులు అమరగోని నర్సయ్య గౌడ్, జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు తాళ్ళపల్లి శ్రీనివాస్ గౌడ్, జిల్లా గౌడ సంఘం కోశాధికారి పొన్నం శ్రీనివాస్ గౌడ్,జిల్లా గౌడ సంఘం నాయకులు మాచెర్ల ప్రసాద్, పొన్నం సత్యం గౌడ్, తాళ్ళపల్లి హరికుమార్ గౌడ్,మాచెర్ల అంజన్న గౌడ్, జక్కుల మల్లేశం గౌడ్, దూలం అంజన్న గౌడ్, పంజాల మల్లేశం గౌడ్, పర్కల మురళీ గౌడ్, జగిరి ప్రభాకర్ గౌడ్, పురుషోత్తం సుగుణకర్, బత్తిని సత్యం గౌడ్, జిల్లా గౌడ సంఘం సభ్యులు పాల్గొన్నారు

# బ్యాంకర్లు నిబంధనలు పాటించాలి..

**మొదటిపేజీ తరువాయి..**

రైతు రుణమాఫీని వర్తింపజేస్తుందని పేర్కొన్నారు. రైతులు ఎలాంటి ఇబ్బందులు పడుకుండా బ్యాంకర్లు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆయా బ్యాంకుల్లో రైతుల అనుమానాలను నివృత్తి చేసేందుకు ఎంక్వయిరీ కౌంటర్లు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. రైతులతో మర్యాదగా వ్యవహరించాలని, నిర్లక్ష్యంగా సిబ్బంది సమాధానాలు ఇవ్వవద్దని సూచించారు. లేనిపోని అపోహలు సృష్టించేలా వ్యవహరించవద్దని పేర్కొన్నారు. కలెక్టరేట్లో జిల్లా వ్యవసాయ అధికారి కార్యాల యంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. రుణమాఫీ పై రైతుల అనుమానాలను వృత్తి కల్పించేందుకు, సూచనలు, సలహాలు అందించేందుకు కంట్రోల్ రూమ్ పనిచేస్తుందని తెలిపారు. ఆయా గ్రామాల్లో వ్యవసాయ అధికారులు సైతం రైతులకు అందుబాటులో ఉంటూ సూచనలు సలహాలు అందించాలని చెప్పారు. రైతుల రద్దీ ఏర్పడనున్న దృష్ట్యా బ్యాంకుల్లో తగిన సిబ్బందిని ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఎల్డిఎం ఆంజనేయులు, జిల్లా వ్యవసాయ అధికారి బత్తుల శ్రీనివాస్, కేడీసీసీబీ సీఈవో సత్యనారాయణ రావు, వివిధ బ్యాంకుల మేనేజర్లు, బ్యాంకర్లు, తదితరులు పాల్గొన్నారు.



# వసతుల కల్పనకు కృషి చేయాలి

**బిజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి కుమార్ యాదవ్**

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, ముస్తాబాద్:** ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పనకు కృషి చేయాలని బిజెవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి కుమార్ యాదవ్ అన్నారు. బీజేవైఎం మండల శాఖ అధ్యక్షులు మెరుగు జితేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్లో సందర్శించి పాఠశాలలో మౌలిక వసతుల గురించి మరియు మధ్యాహ్న భోజన పథకాన్ని గురించి అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజన పథకానికి బడ్జెట్ పెంచి విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. మండలంలో స్వీపర్లు లేని పాఠశాలల్లో వెంటనే స్వీపర్ పోస్టులను,అటెండర్ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయ భర్తీ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకొని తక్షణ పరిష్కారం కోసం విద్యా వాలంటీర్లను నియమించి నాణ్యమైన విద్యను అందించేలా కృషి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి మార్పు దయాకర్ రెడ్డి, బీజేవైఎం మండల ఉపాధ్యక్షులు మానుక బాలకిషన్, సురేష్ యాదవ్, బీజేవైఎం సోషల్ మీడియా కన్వీనర్ నరేందర్ పటేల్, మండల బిజెవైఎం నాయకులు గంట చరణ్ గౌడ్ పొన్నం పవన్, ఓరగంటి చందు, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన అందరికి రుణమాఫీ అందేలా చర్యలు

**సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ**



**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, సిరిసిల్ల:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రుణమాఫీ పథకం మన జిల్లాలో అర్హులైన ప్రతి రైతుకు వర్తించేలా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సమీకృత జిల్లా కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో రైతు రుణ మాఫీ పై బ్యాంకర్లుతో సమీక్ష నిర్వహించి జిల్లాలో ఉన్న రైతు రుణాల వివరాలు బ్యాంకుల వారీగా, వ్యవసాయ సహకార సంఘాల వారీగా కలెక్టర్ తెలుసుకున్నారు. ఈ సమీక్షలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం మొదటి విడత కింద మన జిల్లాలో లక్ష రూపాయల లోపు రుణం తీసుకున్న 23 వేల 986 మంది రైతుల రుణాల సొమ్మును ప్రభుత్వం గురువారం జమ చేస్తుందని, సంబంధిత రైతులకు రైతు రుణమాఫీ సొమ్ము చేరేలా బ్యాంకులు వ్యవసాయ అధికారులు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ సూచించారు. మొదటి దశలో జరుగుతున్న రుణమాఫీ లబ్ధిదారుల జాబితా, పూర్తి స్థాయి లబ్ధిదారుల జాబితాతో లీడ్ బ్యాంకు మేనేజర్ బ్యాంకు వారీగా రీకన్సైల్ చేయాలని, లీడ్ బ్యాంక్ మేనేజర్ కు పూర్తి స్థాయిలో బ్యాంకులు సమాచారం అందజేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతి మండల కేంద్రంలో బ్యాంకర్లు, వ్యవసాయ అధికారులతో గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేయాలని, వ్యవసాయ సహకార సంఘాల బ్యాంకుల ద్వారా రైతులు చేసిన రుణాలను సైతం ప్రభుత్వం మాఫీ చేస్తుందని, ప్రభుత్వం విడుదల చేసిన రుణమాఫీ సొమ్ము వినియోగం పై, ఫెయిల్డ్ ట్రాన్సాక్షన్ వివరాలు ప్రతిరోజు రిపోర్టును అధికారులు అందజేయాలని కలెక్టర్ సూచించారు. వ్యవసాయ శాఖ తరపున సీనియర్ అధికారిని జిల్లాలో రుణమాఫీ గురించి వివరాలు అధికారిగా కేటాయించి ప్రభుత్వం విడుదల చేసిన సొమ్ము సాఫీగా రైతులకు చేరేలా చూడాలని, ప్రతి మండల కేంద్రంలో బ్యాంకర్లు వ్యవసాయ అధికారులతో గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేసి రుణమాఫీకి సంబంధిత వచ్చే ఫిర్యాదులను 30 రోజులలో పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో ఎల్.డి.ఎం.మల్లికార్జున్, డి.ఏ.ఓ. భాస్కర్, యు.బి.ఐ,ఏ.జి.ఎం.సురేష్, ఎస్.బి.ఐ, చీఫ్ మేనేజర్ రామచంద్రుడు, కే.డి.సి.సి, డి.జి.ఎం. రోహిణి, టీ.జి.ఎం.అర్.ఓ, రవి, బ్యాంకర్లు తదితరులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలను అరికట్టడంలో భాగస్వామ్యం కావాలి

**వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి**



**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, వేములవాడ:** జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు వేములవాడ పట్టణ పరిధిలోని స్థానిక ఫంక్షన్ హాల్ లో మాదకద్రవ్యాల వినియోగం వలన కలిగే పరిణామాల పై అవగాహన చేయడంతో పాటు, మహిళ రక్షణ, చట్టాలపై విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించి %వాూ్ చీూ యా ణ=ఖ+తూ% కి సంబంధించిన పోస్టర్స్ ని వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ యవత విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిస కాకుండా మంచిగా చదువుకొని ఉన్నత లక్షలను సాధించాలన్నారు. మత్తు పదార్థాలకు మానసిసంగా బానిస కావడం ద్వారా అనుకోకుండా నేరాలు చేసే అవకాశం ఉంటుందని, యువత విద్యార్థులు గంజాయి, మత్తు పదార్థాలను తరిమికొట్టడంలో భాగస్వామ్యం కావాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. డ్రగ్స్, మత్తు పదార్థాలు, గంజాయి గురించిన సమాచారం తెలిస్తే స్థానిక పోలీసులకు గాని, టాస్క్ఫోర్స్ ఇన్స్పెక్టర్ 87126 56392 లేదా డయల్ -100కు ఫోన్ చేసి సమాచారం అందించాలని అన్నారు. మాధకద్రవ్యాల నిర్ములానే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని అందులో భాగంగా జిల్లాలో విద్యార్థులు,ఉపాధ్యాయుల భాగస్వామ్యం తో యాంటీ డ్రగ్ క్లబ్స్ ఏర్పాటు చేసి జిల్లాలోని అన్ని పాఠశాలలో, కళాశాలలో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. మహిళలు,విద్యార్థినులు వేధింపుల నుండి బయట పడేందుకు దైర్యంగా ముందుకు వెళ్ళడమే మార్గామని,విద్యార్థినిలు పోకిరీల పట్ల జాగ్రత్తగా ఉండాలని, వేదింపులకు సంబందించి ఏదైనా చిన్న సంఘటన జరిగిన వెంటనే ఇంట్లో తల్లిదండ్రులకు గానీ, టీచర్స్ కు గానీ తెలియజేయాలని, ఎవరైనా తమ పట్ల చిన్న తప్పు చేసేందుకు ప్రయత్నిస్తున్న ముందుగానే గుర్తించి అలాంటి వారిని దూరంగా ఉంచాలన్నారు.జిల్లాలో మహిళలు, బాలికలపై జరుగుతున్న నేరాలకు అడ్డుకట్ట వేసేందుకు ఏర్పాటు చేసిన షీ టీమ్ విద్యా సంస్థలు, బస్టాండ్ లు, మహిళలు పని చేసే ప్రాంతాల్లో, బహిరంగ ప్రదేశాల్లో మఫ్టీలో డ్రెస్ లలో నిరంతరం పోకిరీలపై నిఘా ఉంచుతూ మహిళా చట్టాలపై వివిధ అవగాహనా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు.ఎవరైనా వేధించిన, రోడ్డుపై వెళ్లేటప్పుడు,పని చేసే ప్రదేశాల్లో అవహేలనగా మాట్లాడిన ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే 100, జిల్లా షీ టీమ్ నెంబర్ 8712656425 కు పిర్యాదు చేసినచో వారి మీద చట్టపరమైన చర్యాలు తీసుకోవడం జరుగుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో నార్కోటిక్ డిఎస్పీ ఉపేందర్, సి.ఐ వీరప్రసాద్, ప్రిన్సిపాల్ వేణు గోపాల్,ఎస్ ఐ అంజయ్య, షీ టీం ఏ. ఎస్.ఐ ప్రమీల,షీ టీమ్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# సైబర్ నేరగాళ్లతో తస్మాత్ జాగ్రత్త

- రుణమాఫీ పేరుమీద మోసాలకు పాల్పడే అవకాశం
- బెజ్జంకి ఎస్సై కృష్ణారెడ్డి




**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, బెజ్జంకి:** తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన రుణమాఫీ నేపథ్యంలో కొందరు సైబర్ నేరస్థులు ఏదో బ్యాంకు పేరిట వాట్సాప్ ప్రొఫైల్ బ్యాంకు పేరు, పిక్చర్ బ్యాంకు లోగో తో వాట్స్ యాప్‌లో ఎ.పి.కె ఫైల్స్ పంపిస్తున్నారని వాటి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని బెజ్జంకి ఎస్సై కృష్ణారెడ్డి అన్నారు. గురువారం పోలీస్ స్టేషన్ నుండి ఒక ప్రకటన విడుదల చేశారు. సైబర్ నేరగాళ్లు పంపించే ఫైల్ లను యాక్సెప్ట్ చేస్తే మన వాట్స్ యాప్ వాళ్ళ కంట్రోల్‌కి వెళ్లి పోతుందని, మన కాంటాక్ట్స్ లో వున్న ప్రతి ఒక్కరికి మరియు ప్రతి గ్రూప్ నకు మెసేజ్ వెళ్లి,దీని ద్వారా సైబర్ నేరస్థులు మన గూగుల్ పే/ఫోన్ పే మరియు యు పి ఐ ద్వారా డబ్బులు దోచేస్తున్నారని, ట్రెండింగ్ లో వున్న టాపిక్(ఋణ మాఫీ) ద్వారా ఎ పి కె ఫైల్స్ పంపి డబ్బులు కొట్టేస్తున్నారని, కాబట్టి అందరికి తెలియ చేయునది ఏమనగా ఎపి కె ఫైల్స్ వస్తే మీరు ఎట్టి పరిస్థితిలో ఓపెన్ చెయ్యకుండా మీ వాట్స్ యాప్ పనిచేయకుంటే వెంటనే తిరిగి రిఇన్స్టాల్ చేసి రిపోర్ట్ ఆప్షన్ లో రిపోర్ట్ చేసి,ఎవరైనా ఏదయినా నేరానికి గురి అయితే వెంటనే ఎలాంటి ఆలస్యం చెయ్యకుండా ఏ 1930కి కాల్ చెయ్యాలని లేదా www.cybercrime.gov.in పిర్యాదు చేయవచ్చని ఎస్ఐ తెలిపారు.





## ఘనంగా రైతు రుణమాఫీ వేడుకలు

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, తంగళ్లపల్లి:** తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని తాడూరు చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు టోనీ ఆధ్వర్యంలోకాంగ్రెస్ నాయకులు, రైతులతో కలిసి తెలంగాణ ప్రభుత్వం రైతు రుణమాఫీ రెండు లక్షల రూపాయలు చేసినందుకు గాను సీఎం రేవంత్ రెడ్డి గారి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం స్వీట్ల పంపిణీ చేసి, బాణాసంచా పేల్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు టోనీ, జిల్లా నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు,మహిళా నాయకులు,మైనార్టీ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాల అమలులో అధికారుల పాత్ర కీలకం

### జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోతు హుస్సేన్



**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, సిరిసిల్ల:** సంక్షేమ పథకాల అమలులో అధికారుల పాత్ర కీలకం అని జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాతోటు హూస్సెన్ అన్నారు. గురువారం జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాతోటు హూస్సెన్ సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ, ఎస్పీ అఖిల్ మహాజన్, అదనపు కలెక్టర్ లతో కలిసి జిల్లా అధికారులతో సమీక్షించారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో పర్యటించిన జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు ముందుగా వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయాన్ని సందర్శించి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాజన్న సిరిసిల్ల జిల్లాకు వచ్చిన జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులను జిల్లా కలెక్టర్ సాదరంగా స్వాగతించారు. జిల్లాలోని ఎస్టి ప్రజలకు తమ శాఖల ద్వారా చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల వివరాలను ముఖ్య ప్రణాళిక అధికారి, జిల్లా సంక్షేమ అధికారి, విద్యా శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్, ఎక్సైజ్, డి.అర్.డి. ఓ పంచాయతీ, శాఖల అధికారులు, రుణాలపై లీడ్ బ్యాంకు మేనేజర్ వివరించారు. అనంతరం జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుల జిల్లా అధికారులు, ఉద్యోగులు, వివిధ వర్గాల ప్రజలు ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి జనార్ధన్ ,సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు రమేష్, రాజేశ్వర్ ఆయా శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## రైతు హక్కుల సాధన సమితి ప్రెసిడెంట్‌గా జగన్మోహన్



**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, గన్నేరువరం:** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికలకు ముందు రెండు లక్షల రూపాయల పంట రుణమాఫీ చేస్తానని ఇచ్చిన మాట మేరకు ఎన్నికలలో గెలిచిన 7 నెలల కాలంలోనే పంట రుణాలు లక్ష రూపాయలలోపు తీసుకున్న వారి ఖాతాలకు నగదు బదిలీ చేస్తున్నందున మంత్రులు తుమ్మల నాగేశ్వరావు, పొన్నం ప్రభాకర్, మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, కరీంనగర్ జిల్లా రైతుల పక్షాన, తెలంగాణ రైతు హక్కుల సాధన సమితి కరీంనగర్ జిల్లా పక్షాన కృతజ్ఞతలు తెలియజేశారు. రైతులకు స్వీట్లు పంపిణీ చేశారు. తెలంగాణ రైతు హక్కుల సాధన సమితి కరీంనగర్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పుల్లెల జగన్మోహన్, జిల్లా కార్యదర్శి బొడ్డు బాలయ్య, మండల అధ్యక్షులు పుల్లెల రాము మరియు బొడ్డు భూపతి, కొట్టే భూమయ్య, కంతాల చంద్ర రెడ్డి, సందనవేణి ప్రశాంత్ యాదవ్, సందనవేణి ఐలయ్య ,బండారి రవి, కవ్వంపల్లి మల్లయ్య, వెదిర రామస్వామి, బుర్ర రాము, బోయిని తిరుపతి, కొమురయ్య తదితర రైతులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ నేతల పాలాభిషేకం

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, రామడుగు:** రామడుగు మండల కేంద్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వరరావు, చొప్పదండి నియోజకవర్గం శాసన సభ్యులు మేడిపల్లి సత్యంకు పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం తాజా మాజీ ఎంపీపీ జవ్వాజి హరీష్ మాట్లాడుతూ 2022 మే 6న వరంగల్ డిక్లరేషన్ ద్వారా రాహుల్ గాంధీ రైతులకు రూ.2లక్షలు రుణమాఫీ చేస్తామని మాట ఇచ్చారు ఈరోజు మా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నెరవేర్చారు. పదేళ్లు అధికారంలో ఉండి కూడా కేసీర్ రూ.28 వేల కోట్లు కూడా రైతు రుణమాఫీ చేయలేకపోయారు కెసిఆర్ ది బిఆర్ఎస్ పార్టీది చేతకాని ప్రభుత్వగా చరిత్రలో మిగిలిపోయారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఆగస్టు 15లోగా రైతు రుణమాఫీ చేస్తామని ఎన్నికల సమయంలో చెప్పాము చేసి చూపిస్తున్నాము. ఆర్థిక నిపుణులు కూడా రుణమాఫీ కష్టమని చెప్పారు నీబద్ధతతో పట్టుదలతో చేస్తే అసాధ్యాన్ని కూడా సుసాధ్యంగా చేసి చూపించవచ్చురు మాముఖ్యమంత్రి గారు చేసి చూపించారని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి పంజల శ్రీనివాస్ గౌడ్ కొల రమేష్, కరీంనగర్ జిల్లా బీసీ సెల్ చైర్మన్ పులి ఆంజనేయులు గౌడ్, మహిళా అధ్యక్షురాలు కర్ర సత్య ప్రసన్న రెడ్డి గోపాల్ రామడుగు మండలంకాంగ్రెస్ సోషల్ మీడియాకోఆర్డినేటర్ జవ్వాజి అజయ్, వన్నారం సోషల్ మీడియా కోఆర్డినేటర్ భరత్ కర్ణ శీను బాల గౌడ్ ఎల్లన్న వెంకటేష్ లక్ష్మణ్ భువన్ కుమార్ మారుతి అజయ్ మధు విజేందర్ నారాయణ హనుమంతు యూత్ కాంగ్రెస్ నాయకులు దిలీప్ పరశురాము స్వామి రాజు శేఖర్ మండల ముఖ్య నాయకులు గ్రామ శాఖ అధ్యక్షులు ఎన్ ఎస్ యు ఐ యూత్ కాంగ్రెస్ నాయకులు సోషల్ మీడియా కోఆర్డినేటర్లు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.





# బెజ్జంకి ఎడ్లబండి చౌరస్తాలో కాంగ్రెస్ సంబరాలు

- **ప్రధాన చౌరస్తాల్లో ఎడ్లబండ్ల, ట్రాక్టర్లతో ర్యాలీ**
- **మాట మీద ఉండే పార్టీ కాంగ్రెస్ ఒగ్గు దామోదర్, రత్నాకర్**

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్ (బెజ్జంకి) గన్నేరువరం:** అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన ప్రధాన హామీలో ఒకటి రైతు రుణమాఫీ ఇచ్చిన మాట నిలబెట్టుకున్నామని బెజ్జంకి మండల కేంద్రంలో ఎడ్లబండి చౌరస్తా లో కాంగ్రెస్ శ్రేణులు ఎడ్ల బండ్లతో , ట్రాక్టర్ లతో వెళ్లి చౌరస్తాలో ఎడ్లబండితో ఉన్న రైతు బొమ్మకి పూల మాల వేసి మండల ప్రధాన చౌరస్తా ల గుండా భారీ ర్యాలీ నిర్వహించారు. తదనంతరం రైతు వేదిక లో స్థానిక రైతులతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రుణమాఫీ ప్రారంభోస్సవ కార్యక్రమాన్ని వీడి యో కాన్ఫరెన్స్ ద్వారా పలువురు రైతులతో కలిసి విక్షించారు. రైతులతో కలిసి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మిఠాయి పంచుకుని జై కాంగ్రెస్ , జై రేవంత్ నినాదాలతో రైతు వేదిక దద్దరిల్లింది. ఈ సందర్భంగా ఒగ్గు దామోదర్, రత్నాకర్ మాట్లాడు తూ దేశంలో ఏ రాష్ట్ర చేయని విధంగా కనీవినీ ఎ రుగని రీతిలో ఒకే విడుతలో రెండు లక్షల రుణమా ఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అని 2022 మే 6న వరంగల్ రైతు డిక్లరేషన్ లో రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం రైతు రుణమాఫీ చేసి మాట నిలబెట్టుకున్న ఘనత కాంగ్రెస్ పార్టీదే అన్నారు. గురువారం ఈ దినం చేసిన లక్షలోపు రైతు రుణ మాఫీ ద్వారా జిల్లాలో మానకొండూరు నియోజకవ ర్గంలో 15,447 మంది రైతులు రుణమాఫీ లబ్ది పొందారని బెజ్జంకి మండలంలో 2023 మంది లబ్ది పొందారని తెలిపారు. పదేళ్లు అధికారంలో ఉండి కేసీఆర్ గారు 28 వేల కొట్లు రైతు రుణమాఫీ చేయలేకపోయారు కానీ ఈరోజు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఒకే విడతలో 31 వేల కోట్లకు పైగా రుణమాఫీ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ముక్కిస రత్నాకర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్, చెప్యాల శ్రీనివాస్ గౌడ్, జెల్లా ప్రభాకర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అక్కరవేణి పోచయ్య, బెజ్జంకి మాజీ సర్పంచ్ రావుల నర్సయ్య, చిలివేరు శ్రీనివాస్ రెడ్డి, పులి కృష్ణ, శనగొండ శ్రవణ్ రాసూరి మల్లికార్జున్, మహంకాళి ప్రవీణ్, గూడెల్లి శ్రీకాంత్, మధుసూదన్ రెడ్డి, కుంట హరికృష్ణ, పులి రమేష్, రొడ్డ మల్లేశం, రామచంద్ర, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.



## శాకంబరీ ఉత్సవాలు

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, కరీంనగర్:** నగునూర్‌లోని శ్రీ దుర్గా భవానీ ఆలయంలో ఆలయ ధర్మాధి కారి, వేదపండితులు పురాణం మహేశ్వర శర్మ ఆధ్వర్యంలో జరుగు తున్న ఆషాఢ శాకాంబరీ ఉత్సవా లలో భాగంగా గురువారం అమ్మవా రిని గుండుదోసకాయల మాలలతో అలంకరించారు. ఆలయ అర్చకులు అమ్మవారికి విశేష హారతులు, ప్రత్యేక పూజలు నిర్వహించారు.



## ఇళ్ల మధ్యలో మురుగునీరు

తెలంగాణ క్యాపిటల్ న్యూస్, గన్నేరువరం: మండల కేంద్రంలోని పాలెపు ఇండ్లకు, అలాగే కాసింపేట, పారువెల్ల గ్రామాలకు వెళ్లే రహదారిపై పెద్ద గుంత ఏర్పడింది. అందులో నీరు నిలువ ఉండడంతో ప్రజలు దోమల బారిన పడి ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నీరు వెళ్లే దారి లేక ఇండ్ల మధ్య నీరు నిలువ ఉండడంతో దుర్గంధం వాసన రావడం వల్ల మూక్కులు మూసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని కాలనీ వాసులు పేర్కొంటున్నారు. అధికారులు స్పందించి వెంటనే మురుగునీరు వెళ్లే దారి చూడాలని డిమాండ్ చేశారు.

## పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో పోచమ్మ బోనాలు



**తెలంగాణ క్యాపిటల్ న్యూస్ (బెజ్జంకి), గన్నేరువరం:** గ్రామ దేవత పోచమ్మ తల్లి కి మండలంలోని రేగులపల్లి గ్రామానికి చెందిన పద్మశాలి సంఘం అధ్వర్యంలో చిరుజల్లుల మధ్యలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. వారి ఇంటి నుండి మహిళలు నెత్తిన బోనం ఎత్తి డప్పు చప్పుళ్ళ నడుమ ప్రధాన విధుల గుండా బయల్దేరి అమ్మవారి ఆలయానికి చేరుకొని దేవతకి బోనం , నైవేద్యం సమర్పించి భక్తి శ్రద్ధలతో మొక్కులు చెల్లించుకున్నారు. ఆషాడమాసం లో ప్రతి ఎటా తమ సంఘం నుండి బోనాలు చేస్తామని. వర్షాలు సమవృద్ధిగా కురిసి పంటలు పండాలని , సుఖ సంతోషాలలు వెల్లివిరియాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో రేగులపల్లి గ్రామ పద్మశాలి సంఘం అధ్యక్షుడు చేర్యాల సంతోష్ బూర మధు, శ్రీనివాస్, సంపతి భూమయ్య, మురళి, జనార్ధన్, మనోహర్, రఘుపతి, రమేష్, లచ్చయ్య, శంకరయ్య, రాములు తిరుపతి, కనుకయ్య, నర్సయ్య, రామస్వామి, రవి, మహిళలు, యువకులు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసా ఎగవేసినందుకా సంబరాలు

**రైతులకు కోతలు కాంగ్రెస్ నేతలకు పండగల**

**బీఆర్ఎస్ సోషల్ మీడియా ఇంఛార్జి శేఖర్ బాబు ధ్వజం**



**తెలంగాణ క్యాపిటల్ న్యూస్ (బెజ్జంకి), గన్నేరువరం:** రుణమాఫీ చేశమంటూ కాంగ్రెస్ నేతలు గొప్పలు చెపుతూ సంబరాలు చేసుకోవటం విడ్డూరమని బీఆర్ఎస్ సోషల్ మీడియా మానకొండూర్ నియోజకవర్గ ఇంఛార్జి ఎల శేఖర్ బాబు హెద్దేవ చేశారు. ఎల శేఖర్ బాబు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రకటనలో ఏం సాధించారని సంబరాలు చేసుకుంటున్నారో అర్థం కావట్లేదని, రబీ, ఖరీఫ్ లో రైతులకు చెల్లించాల్సిన రైతు భరోసా సొమ్ము ఎగ్గొటినందుకా లేదా రుణమాఫీ లో కోత పెట్టి మోసం చేసినందుకా అని ఎద్దేవా చేశారు. పంట నష్ట పరిహారం ఇవ్వకుండా ,రుణమాఫీ లో కూడ లక్ష లోపు అందరికీ రుణమాఫీ కాలేదని, సంబరాల పేరిట ఊరికి కొంత మందికి మాత్రమే రుణమాఫీ చేసి,మిగిలిన వారికి చేయలేదని,పలువురు రైతులు తమకు ఎందుకు రుణమాఫీ కాలేదని ఆందోళనలో రైతులు ఉన్నారని ,వారికి అధికారులు సరైన సమాధానం చెప్పకుండా దాటవేస్తున్నారని,వారికి కూడ ప్రభుత్వం నుండి గైడ్ లైన్స్ రాలేదని,ఇకనైనా రాబోవు లిస్ట్ లో విధి విధానాలతో రుణమాఫీ విడుదల చేయాలని ,రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధి పొందేందుకే ఈ రుణమాఫీ ఎత్తుగడ అని,రైతు భరోసా పేరుతో ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రబీ, ఖరీఫ్ సీజన్ లో రైతులకు 15 వేలు, కౌలు రైతులకు 12 వేలు ఎందుకు ఇవ్వలేదో ఈ ప్రభుత్వం ప్రజలకు చెప్పాలని ఇకనైనా ప్రచారం మని పని చేయాలని హితవు పలికారు.